**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

తేది: 09.07.2015
విజయవాడ

**శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాదు.

ప్రచురణార్థం: ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

**విషయం: జూలై 10 నుండి తలపెట్టిన మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమ్మెను నివారించుటకు మీ జోక్యం కోరుతూ...**

రాష్ట్రంలోని మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు కనీస వేతనం రూ.15,432లు ఇవ్వాలనీ, అలాగే రెగ్యులరైజేషన్ డిమాండ్లతో జూలై 10వ తేదీ (శుక్రవారం) నుండి కార్మిక సంఘాలు సమ్మె తలపెట్టాయి. వారి సమస్యలు పరిష్కరించడానికి ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని సిపిఐ(యం) కోరుతున్నది.

మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు కోరిన డిమాండ్స్ న్యాయసమ్మతమైనవి. ఇప్పటికే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు, విశ్వవిద్యాలయాలు తదితర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు పెంచుతూ జి.వోలు జారీ చేసింది. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు పెంచకపోవడం సరైందిగాదు. పట్టణాల్లో పారిశుధ్యం దిగజారితే ప్రజారోగ్యానికి మరింత ప్రమాదం కలుగుతుంది.

కార్మికుల సంక్షేమంతో పాటు కోట్లమంది ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రిగా మీరు జోక్యం చేసుకొని సమస్యల్ని పరిష్కరించాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి